సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
మంగళవారం 19 డిసెంబర్ 2023 : పేజీలు 8

### లైంగిక వేధింపుల కేసులో

# ఐదుగురు అరెస్టు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃలాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో లైంగిక వేఐదుగురు నిందితులను లాలాగూడ పోలీసులు అరెస్టు చేసినట్లు ఈస్ట్ జోన్ డి.సి.పి. జారీ చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ కేసుకు సంబంధించి ఈస్ట్ జోన్ డి.సి.పి. తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.....సికింద్రాబాద్,రైల్వే క్వార్టర్స్‌కు చెందిన బర్నా యేసు (32),మెకానిక్‌గా పనిచేస్తుంటాడు. గచ్చిబౌలిలోని గండి మైసమ్మ సమీపంకు చెందిన సీతా మధు (31),నిరుద్యోగిగా వ్యవహరిస్తున్నాడు. మౌలాలి ఈ.సి.ఐ.ఎల్. సమీపంలోని దుర్గానగర్‌కు చెందిన సిరిగిరి ప్రశాంత్‌కుమార్ (20) డిగ్రీ కాలేజీలో ఒపెన్ డిగ్రీ చేస్తున్నాడు. మౌలాలిలోని ప్రశాంత్‌నగర్ దుర్గానగర్ చెందిన పాథమ్ తరుణ్ కుమార్ (20 )అనే వ్యక్తి సెంట్రింగ్ పనిచేస్తున్నాడు.మల్కాజ్‌గిరిలోని ఉప్పర్‌గూడకు చెందిన నిరుద్యోగి కేశోజువ రోహిత్ (19)లు స్నేహితులు. ఈనెల 7వ తేదిన ఏ1 అనే నిందితుడు హోండా ఆక్టివా బైక్‌మీద రోడ్డు గుండా వెళ్ళుతుండగా, అదే రోడ్డుమార్గం గుండా నడుచుకుంటూ వెళ్ళుతున్న ఓ మహిళాను లిఫ్ట్ ఇస్తున్నట్లు నటిస్తూ, ఆమెను ప్రశాంత్‌నగర్‌లోని పాత రైల్వే క్వార్టర్స్‌కు తీసుకెళ్ళి, వదిలివేసి, వెంటనే ఏ2కు ఫోన్ ద్వారా సమాచారం అందించగా, ఏ2కూడ మరో ముగ్గురికి సమాచారం అందించి, అక్కడినుంచి వెళ్ళిపోయాడు. హుటాహుటీన ఏ-3,ఏ4,ఏ5లువచ్చి ఆ మహిళను లైంగికంగా వేధిస్తుండగా,విశ్వాసనీయమైన సమాచారం మేరకు బాధితురాలి ఫిర్యాదు మేరకు మహిళాను లైంగిక వేధింపుకు పాల్పడిన ఐదుగురు నిందితులను లాలాగూడ పోలీసులు అరెస్టుచేసి,వారిని రిమాండ్‌కు పంపినట్లు డి.సి.పి. తెలిపారు. ఈదాడి కేసు చిలకలగూడ డివిజన్ ఏ.సి.పి. వి. జయపాల్‌రెడ్డి పర్యవేక్షణలో, లాలాగూడ ఇన్‌స్పెక్టర్ కె. మధులత ఆధ్వర్యంలో వారసిగూడ డి.ఐ. ప్రభాకర్,చిలకలగూడ డి.ఐ.శ్రీశైలం, ఎస్.ఐ.సిహెచ్. నాగరాజు,షాహిద్ పాష,ప్రకాష్‌రెడ్డి,ఆంజనేయులుతోపాటు చిలకలగూడ డివిజన్ పోలీసులందరు ఎంతో చాకచక్యంగా వ్యవరించి,లైంగిక వేధింపుకు పాల్పడుతున్న ఐదుగురు నిందితులను అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు డి.సి.పి. తెలిపారు.

## ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వ్యాపారం చేసుకోవాలి : ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :కొత్తపేట రైతుబజార్ సర్వీస్ రోడ్డు లో వ్యాపారం చేసుకునే వారిని సోమవారంఈ ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ,ఎల్.బి.నగర్ ట్రాఫిక్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ నవీన్ రెడ్డి లతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మిగతా 7లో

# చెరువు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరిస్తూ మౌలిక వసతుల కల్పనకు కృాఎషి చేస్తున్నామని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు.సోమవారం చందానగర్ డివిజన్ పరిధిలోని రేగులకుంట చెరువు సుందరీకరణ,అభివృాఎద్ధి పనులను సేల్స్ ఫోర్స్ కంపెనీ సీఎస్ఆర్ ఫండ్స్ ద్వారా 1 కోటి 50 లక్షల వ్యయంతో రేగులకుంట చెరువు సుందరీకరణ పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మురికి కూపం లాంటి చెరువును స్వచ్చమైన చెరువుగా తీర్చిదిద్దడమే ధ్యేయమని పేర్కొన్నారు.సమాజ హితం కోసం ఐటీ కంపెనీ ముందుకు రావడం చాలా గర్వించదగ్గ విషయమని సాఫ్ట్ వేర్ సంస్థ ప్రతినిధులను ప్రత్యేకంగా అభినందించారు. చెరువు సుందరీకరణ, అభివృాఎద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేల్స్ ఫోర్స్ ఐటీ కంపెనీ కంపెనీ ప్రతినిధులు చైతన్య తాళ్లూరి, చందానగర్ డివిజన్ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, నాయినేని చంద్రకాంత్ రావు, పూర్ణచందర్, సీతారామయ్య, చంద్రశేఖర్, బాబు మోహన్ మల్లేష్, ప్రశాంత్, సందీప్ రెడ్డి, అవినాష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎండీగా సుదర్శన్ రెడ్డి బాధ్యతల స్వీకరణ



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):జలమండలి నూతన ఎండీగా సి.సుదర్శన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటలకు ఆయన దానకిశోర్ నుంచి ఛార్జ్ తీసుకున్నారు. నూతన ఎండీకి జలమండలి అధికారులు, ఉద్యోగులు ఘన స్వాగతం పలికి.. శుభాకాంక్షలు తెలిపారు.నేపథ్యం, వివరాలు :సుదర్శన్ రెడ్డి ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీసు - 2002 బ్యాచ్ కి (తెలంగాణ క్యాడర్) చెందిన అధికారి. 2002 నుంచి 2003 వరకు ఉత్తరాఖండ్ లోని లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ లో శిక్షణ తీసుకున్నారు. తర్వాత 2003 లో ఖమ్మం జిల్లాకు శిక్షణలో భాగంగా వెళ్లారు. 2004 ఆగస్టు నుంచి 2005 వరకు అప్పటి విశాఖ పట్నం జిల్లా పాడేరులో సబ్ కలెక్టర్ గా పనిచేశారు. 2005 డిసెంబరు నుంచి 2006 వరకు రాజమహేంద్రవరం మున్సిపల్ కమిషనర్ గా పనిచేశారు. 2006 జులై నుంచి 2007 సెప్టెంబరు వరకు తూర్పు గోదావరి జిల్లాకు జాయింట్ కలెక్టర్ గా పనిచేశారు. 2007 సెప్టెంబరు నుంచి 2009 సెప్టెంబరు వరకు కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్ చార్మినార్ డివిజన్ లో డిప్యూటీ కమిషనర్ గా విధులు నిర్వర్తించారు. 2009 సెప్టెంబరు నుంచి 2012 జులై వరకు రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్గా పనిచేశారు.

## గతంలో కేంద్ర సర్వీసుల్లో పనిచేసిన అనుభవం



2012 జులై నుంచి 2014 వరకు కర్నూలు జిల్లా కలెక్టర్ గా పనిచేశారు. 2014 ఆగస్టు నుంచి 2015 మార్చి వరకు కమర్షియల్ టాక్స్ డిపార్ట్ మెంట్ కమిషనర్ కు సెక్రటరీగా విధులు నిర్వర్తించారు. ఆ తర్వాత కేంద్ర సర్వీసుల్లోకి వెళ్లారు. 2015 మార్చి నుంచి 2017 సెప్టెంబరు వరకు కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖలో డైరెక్టర్ గా పనిచేశారు. అనంతరం 2017 సెప్టెంబరు నుంచి 2019 డిసెంబరు వరకు రక్షణ శాఖలో డైరెక్టర్ గా విధులు నిర్వర్తించారు. తర్వాత మళ్లీ తెలంగాణకు వచ్చేశారు. 2020 జనవరి నుంచి 2023 డిసెంబరు 17 వరకు పురపాలక, పట్టణాభివృాఎద్ధి శాఖ సెక్రటరీగా విధులు నిర్వర్తించారు. తాజాగా జలమండలి ఎండీగా బాధ్యతలు స్వీకరించారు.కాగా ఇప్పటి దాకా జలమండలి ఎండీగా పనిచేసిన దానకిశోర్.. పురపాలక, పట్టణాభివృాఎద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా పదోన్నతిపై వెళ్లారు. ఆయన జలమండలి చరిత్రలో సుదీర్ఘకాలం పనిచేసిన మేనేజింగ్ డైరెక్టర్ గా రికార్డు సృాఎష్టించారు. 2016 ఏప్రిల్ లో ఛార్జ్ తీసుకున్న ఆయన.. 2023 డిసెంబరు వరకు ఎండీగా బాధ్యతలు నిర్వహించారు. ఆయన హయాంలో.. ఐటీ, రెవెన్యూ, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరాలో విప్లవాత్మకమైన మార్పులు, సంస్కరణలు తీసుకొచ్చారు. జలమండలికి అనేక అవార్డులు తీసుకొచ్చి బోర్డు ప్రతిష్ఠను మరింత పెంచారు.

# తిమ్మాపూర్ నుండి తిరుమలకు..!

-ఎన్నికల ముందు మొక్కు చెల్లింపుకై తిమ్మాపూర్ కాంగ్రెస్ నాయకులు వస్పుల మహేందర్, పాశం కృష్ణ

-వెంకటేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి -నాయకుడిగా కాకుండా సేవకుడిగా పనిచేసి ప్రజల రుణం తీర్చుకుంటా : ఎమ్మెల్యే విర్లపల్లి





కొత్తూరు, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 18):తిరుమల తిరుపతి వెంకటేశ్వరుడి అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో షాద్‌నగర్ ఎమ్మెల్యేగా వీర్లపల్లిశంకర్ గెలిస్తే తిమ్మాపూర్ నుండి తిరుపతి వరకు పాదయాత్ర చేపట్టి వెంకటేశ్వర స్వామిని దర్శించుకుంటామని కొత్తూర్ మండలం స్టేషన్ తిమ్మాపూర్‌కి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అసెంబ్లీ ఎన్నికలకు ముందు మొక్కుకున్నారు. ఈ మేరకు షాద్‌నగర్ లో వీర్లపల్లిశంకర్ భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిచిన సందర్భంగా సోమవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు వస్పుల మహేందర్, పాశం కృష్ణల ఆధ్వర్యంలో స్టేషన్ తిమ్మాపూర్, తిమ్మాపూర్‌కు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తిమ్మాపూర్ నుండి తిరుమలకు పాదయాత్రను చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే విర్లపల్లి శంకర్ ముఖ్యఅతిధిగా హాజరై పాదయాత్రను ప్రారంభించారు. అంతకుముందు చేగూరు రోడ్డువద్ద ఉన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో వారు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ తన గెలుపుకొరకు అహర్నిషలు శ్రమించి, తనను ఆదరించిన ప్రజలందరికి ధన్యవాదాలు తెలిపారు. షాద్‌నగర్‌లో కాంగ్రెస్ గెలుపు ప్రజల విజయమని వీర్లపల్లి పేర్కొన్నారు. తనపై ఎంతో నమ్మకంతో ప్రజలు తనను ఎమ్మెల్యేగా గెలిపించినందుకు షాద్‌నగర్‌ను అన్నివిధాల అభివృద్ధి చేసి ప్రజల నమ్మకాన్ని కాపాడుకుంటూ నాయకుడిగా కాకుండా సేవకునిగా సేవలందిస్తానని భరోసానిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే అభివృద్ధి సాధ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గొంగోళ్ల హరినాథ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సుదర్శన్‌గౌడ్, ఏనుగు జనార్ధన్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్ , కాంగ్రెస్ నాయకులు పాశం కృష్ణ , సురేష్ , మల్లిక్ , బాలు, మొగిలిగిద్ద శ్రీనివాస్ ,దయానంద రెడ్డి ,శివకుమార్ ,సురేందర్ ,పాండురంగారెడ్డి , రాజు నాయక్ ,హుస్సేన్ , జగన్ , చిల్కమర్రి నర్సింహ్మా, అంజి , మల్లేష్ , శేఖర్, కిట్టు, చైతన్య , శ్రీకాంత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు .



# అమ్మా.. మీ రుణం తీర్చుకుంటా

★షాద్‌నగర్ ఎమ్మెల్యేను సత్కరించిన పెంజర్ల సర్పంచ్ మామిడి వసుంధరమ్మ

★నా గెలుపు కొరకు కృషిచేసిన ప్రతి ఒక్కరి మేలు జీవితాంతం మరువను : షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





కొత్తూరు, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 18): నా గెలుపుకొరకు అహర్నిషలు కృషిచేసిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటూ షాద్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతానని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సామాన్య కుటుంబానికి చెందిన తనను గుండెల్లో పెట్టుకొని శాసనసభ్యులుగా గెలిపించిన ప్రజల మేలు జీవితాంతం మరువలేనని ఆయన పేర్కొన్నారు. కొత్తూర్ మండలం పెంజర్ల గ్రామాన్ని సోమవారం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సందర్శించారు. ఎమ్మెల్యేగా ఎన్నికై తొలిసారిగా గ్రామానికి విచ్చేసిన ఆయనను సర్పంచ్ మామిడి వసుంధరమ్మ శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వీర్లపల్లి మాట్లాడుతూ అమ్మా మీ రుణం తీర్చుకుంటా, నా గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్క కార్యకర్తను, నాయకులను గుర్తుంచుకుని వారి శ్రమను వృధా కానివ్వనన్నారు. తెలంగాణలో నియంత పాలన అంతమొందిందని, ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలో ప్రజా ప్రభుత్వం కొనసాగుతున్నదని, రాబోవు రోజుల్లో షాద్‌నగర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు, తాండాలను సమస్యలు లేని ప్రాంతాలుగా తీర్చిదిద్దేందుకు శాయశక్తులా కృషిచేస్తానని తెలిపారు.షాద్‌నగర్‌లో కాంగ్రెస్ గెలుపు కోసం కష్టపడ్డ షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు.పెంజర్ల అభివృద్ధిలో తాను కూడ భాగస్థుడినవుతానని, అభివృద్ధిని కాంక్షించేవారందికి అండగా నిలబడే విధంగా చూస్తామని వీర్లపల్లి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మామిడి సిద్ధార్థ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక రక్షణ లేని వ్యవసాయ కార్మికులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలి

భారతీయ కేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యదర్శి ఎన్. బాలమల్లేష్




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ బానిసలుగా జీవితాలు గడువుతున్న వ్యవసాయ కూలీలు ,భూమిలేని బడుగుబలహీన వర్గాలకు చెందిన వారి పరిస్థితి హృదయ విదారకంగా ఉందని భారతీయ కేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యదర్శి ఎన్. బలమల్లేష్ ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్రంలో పారిశ్రామిక కార్మికులతో పోలిస్తే వ్యవసాయ కూలీల వేతన స్థాయి చాలా తక్కువ అని, సామజిక రక్షణ కూడా లేని వ్యవసాయ కార్మికులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలని అయన కోరారు. సోమవారం సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యాలయం మగ్ధం భవన్ లో రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి సమావేశం సంఘం రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఎన్. బలమల్లేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగిస్తూ వ్యవసాయ కార్మికుల జీవనోపాధి భద్రతను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని గత బిఆర్ఎస్ ప్రభుత్వం పుర్తిగా విస్మరించాయని ఆరోపించారు. వ్యవసాయ కార్మికులకు ఉపాధినిచ్చే మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం బడ్జెట్ నిధుల్లో కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం 30 శాతానికి పైగా కోతలు విధించి వ్యవసాయ కార్మికుల కడుపు కొడుతుందని, నిధుల్లో కోతల వల్ల సంవత్సరానికి100 రోజులకు పని దొరకకుండా కేవలం 40 రోజులకు మాత్రమే పని దొరుకుతుందని అయన విమర్శించారు. వచ్చే సంవత్సరం గ్రామీణ ఉపాధి హామీ చట్టనికి రూ. 10 వేల కోట్లు బడ్జెట్ కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని అయన డిమాండ్ చేసారు. అసంఘటిత కార్మికులుగా ఉన్న వ్యవసాయ కార్మికుల వేతనాలు పెంచడంకోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జిఓ తీసుకవచ్చి అమలు జరిగేలా చెర్యలు తీసుకోవాలని అలాగే ప్రాథమిక సామాజిక భద్రతలో భాగంగా డబల్ బెడ్ రూమ్ ఇళ్ళు, భీమా, వైద్య సంరక్షణ, ప్రసూతి మరియు వృద్ధాప్య ప్రయోజనాలు అందించాలని ఎన్. బలమల్లేష్ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి కు విజ్ఞప్తి చేసారు. అనంతరం ఇటీవలే పాట్నా లో జరిగిన భారతీయ కేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ మహాసభల్లో ఎన్. బలమల్లేష్ జాతీయ కార్యదర్శిగా ఎన్నికైన సందర్బంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి సభ్యులు శాలువా, పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె. సృజన కుమార్, రాష్ట్ర నాయకులూ ఎల్. శ్రావణ్ కుమార్, టి. శంకర్, బాబు, బి. నరసింహ, విజయ, లక్షమయ్య, బిక్షపతి, బి. రవీందర్, వి. బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్‌లో అదృశ్యమైన యువకుడు ఆత్మహత్య



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అదృశ్యం అయిన యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ జగదీష్ తెలిపిన వివరాల ప్రకారం మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ డాల్ఫిన్ దుర్గా కౌంటీ 216 లో నివాసం ఉంటున్న పవన్ కళ్యాణ్ (25) ఈ నెల 14న ఉదయం 10 గంటలకు ఉద్యోగం ఇంటర్వ్యూ ఉందని ఇంట్లో చెప్పి వెళ్లాడు. రాత్ర అయినా పవన్ ఇంటికి తిరిగి రాకపోవడంతో దీంతో కుటుంబ సభ్యులు మియాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కాగా ఆదివారం మధ్యాహ్నం దీప్తిశ్రీనగర్ లోని ధర్మపురి క్షేత్రంలోని చెట్ల పొదల్లో ఓ వ్యక్తి మృతదేహం పడిఉందని పోలీసులకు స్థానికులు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు ఘటనాస్థలికి వెళ్లి పరిశీలించగా మృతుడు పెట్రోల్ పోసుకొని తగులబెట్టుకొని మరణించినట్లు గుర్తించారు. మృతుని బావ అనుదీప్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఆక్రమణ, అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి : బిజెపి అధ్యక్షులు ఆకుల సతీష్



నిజాంపేట్ మేజర్ న్యూస్ :నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో 11 సర్వే నెంబర్లను ప్రభుత్వ భూముల ఆక్రమణ, అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని బిజెపి అధ్యక్షులు ఆకుల సతీష్ ఆధ్వర్యంలో సోమవారం అడిషనల్ కలెక్టర్ కి ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ ముదిరాజ్ మాట్లాడుతూ నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో గత రెండు నెలలు ఎన్నికల సమయంలో దాదాపు 11 సర్వే నెంబర్ నందు ప్రభుత్వ భూములు ఆక్రమించుకొని, అక్రమ నిర్మాణాలు జరుగుతున్న వాటిపై తక్షణమే పూర్తిస్థాయిలో రెవెన్యూ అధికారులు కూల్చివేసి ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకొని ప్రజా అవసరాలకు వినియోగించాలని కోరారు. అదేవిధంగా జీవో నెంబర్ 59 ద్వారా ప్రభుత్వ భూములు కబ్జా చేసుకుని అక్రమ నిర్మాణాలు చేసి తప్పుడు పత్రాలతో అప్లై చేసుకున్న వారిపై పూర్తిస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. అర్హులకు మాత్రమే రెగ్యులరైజ్ చేయాలని కోరారు. బాచుపల్లిలో సబ్స్టేషన్ మంజూరై సంవత్సరం గడుస్తున్న ప్రభుత్వ స్థలాన్ని కేటాయించకపోవడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, తక్షణమే సబ్స్టేషన్కు 2000 గజాల స్థలాన్ని కేటాయించాలన్నారు. హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిచిన బిఆర్ఎస్ అభ్యర్థి కార్పొరేషన్లో ఇన్ని జరుగుతున్న ఎందుకు పట్టించు కోవడం లేదని? ప్రజలు ఇప్పటికైనా అన్ని గమనించాలని, ఎన్నికల్లో గెలిచిన, ఓడిన ప్రజల పక్షాన నిలబడతామని, ప్రజా సంపదను కాపాడుతామని, ప్రజల మౌలిక వసతుల కోసం పోరాడుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొ రేషన్ సెక్రటరీ అరుణ్ రావు, స్పోక్స్ పర్సన్ కౌశిక్ నాయుడు, ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొంకి రాము, ట్రేడర్ సెల్ కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మాధవరావు, ఓబిసి మోర్చా జనరల్ సెక్రెటరీ ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వ హయాంలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములపై వెంటనే విచారణ చేయాలి..

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేసిన బీసీ సంఘర్షణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబాల మహేష్ గౌడ్

కూకట్‌పల్లి,మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ భూముల అన్యాక్రాంతపైన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించి గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిని వెంటనే బట్టబయలు చేసి ప్రజలకు వివరించాలని కాంగ్రెస్ సీనియర్ నేత, బీసీ సంఘర్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబాల మహేష్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. సోమవారం ఓ సమావేశంలో అంబాల మహేష్ గౌడ్ మాట్లాడుతూ 2014 జూన్ రెండవ తేదీన తెలంగాణ రాష్ట్ర ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు కొన్ని వందల ఎకరాల భూములు పేద ప్రజల పేరుతో గత ప్రభుత్వం సొంత స్వలాభాలకు వాడుతుందని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుపరిపాలన మొదలు కావడంతో ప్రజలు కొత్త ఆలోచన రేకెత్తిందని అసలు రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు ఎన్ని ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నాయి అవి ఎవరెవరి దగ్గర ఉన్నాయి అనే వాటి పైన విచారణ జరగాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలియజేశారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో కొలువులు రాక .. సాగు చేసేందుకు భూమి లేక దళితులు పేద వర్గాలు ఎంతో ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో వచ్చే తరానికి భూములు అందించాల్సిన బాధ్యత కూడా మనపైనే ఉందని గుర్తు చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 21వ తేదీన జరగనున్న కలెక్టర్ల సమావేశంలో భూముల గురించి విచారణ చేపట్టి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు వారికి సహకరించిన అధికారులను సైతం వెంటనే వారి ఉద్యోగాల నుండి తొలగించి విచారణ చేపట్టాలని కోరారు.





ఉప్పల్ నియోజకవర్గ మున్నూరు కావు సంఘం అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాస్ రావు, కన్వీనర్ గంధం నాగేశ్వరరావు ల ఆధ్వర్యంలో సోమవారం ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఉప్పల్ నియోజకవర్గ మున్నూరు కావు సంఘం పది డివిజన్ల ప్రెసిడెంట్లు , కుల పెద్దలతో కలిసి పూల బొకే, శాలువాలు , దండలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్లు లక్ష్మీనారాయణ, లక్ష్మీకాంతయ్య, వేల్పుల శ్రీనివాస్, ఆకుల శ్రీనివాస్, కటారి భాస్కర్, యు శ్రీనివాస్ రాజాబాబు, నవీన్, వెంకన్న, రాజు, నానాజీ, గడ్డం శ్రీనివాస్, కునా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ సేవా సమితి క్యాలెండర్ ఆవిష్కరణ

మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 18)ః మణికొండ మున్సిపల్‌లోని కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో నూతన సంవత్సర 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుడూరు సత్యనారాయణ, కోసరాజు విజయ్‌కుమార్ హజరై క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రసిడెంట్ కమ్మ బ్రహ్మజి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అంద రు సుఖ సంతోషాలతో ఉండాలని కొరారు. కాకతీయ సేవా సమితి ద్వారా ఇంకా ఎన్నొ సేవా కార్యక్రమాలు చేయాలని అన్నారు. కమ్మ సామాజిక వర్గంలో అనారొగ్యంతో భాదపడుతున్న విద్యార్ధులకు, చదువుకోలేని పరిస్థితులలో ఉన్నవారికి సాయం చేస్తూ ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రసిడెంట్ మందలపు జగదీష్, ప్రత్తిపాటి కొత్తపల్లి శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణి స్కూల్లో ఘనంగా తానా అమ్మ నాన్న గురువు పద్యార్చన



జీడిమెట్ల మేజర్ న్యూస్ : చింతల్ లో గల త్రివేణి స్కూల్ లో తానా అమ్మ నాన్న గురువు పద్యార్చన సోమవారం ఘనంగా జరిగింది. ఉత్తర అమెరికా తెలుగు సంఘం తానా, 100 దేశాల్లో ఉన్న వందకు పైగా తెలుగు సంఘాల సమన్వయంతో వందేవిశ్వమాతరమ్ పేరుతో చిగురుమళ్ళ శ్రీనివాస్ 100 దేశాల్లో నిర్వహిస్తున్న శాంతి సద్భావన యాత్రలో భాగంగా తానా అమ్మ నాన్న గురువు శతక పద్యార్చన కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తానా అధ్యక్షులు నిరంజన్ శృంగవరపు తానా పూర్వ అధ్యక్షులు జయశేఖర్ తాళ్ళూరి తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా 10 లక్షల మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారని అన్నారు. దీనిలో భాగంగా చింతల్ త్రివేణి స్కూల్ విద్యార్థులు చిగురుమళ్ళ శ్రీనివాస్ రచించిన అమ్మ శతకం, నాన్న శతకం, గురువు శతకాలలోని పద్యాలను కంఠస్థం చేసి 750 మంది సామూహిక గానం చేశారు. అనంతరం డైరెక్టర్ జి. వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ విద్యార్థులకు పెద్దల పట్ల గౌరవం పెంచడానికి ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుబ్బారావు, ఉపాధ్యాయులు, వైస్ ప్రిన్సిపల్ నళిని, సిఆర్ఓ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి : ఎమ్మెల్యే వివేకానంద







కొంపల్లి మేజర్ న్యూస్ :ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, అందరి సహకారంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పరుస్తానాని కుత్బుల్లాపూర్ నియోజక వర్గం శాసనసభ్యులు కేపీ వివేకానంద్ పేర్కొన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు ఎమ్మెల్యే కేపీ వివేకానందను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ ప్రతిపక్షాల ప్రలోభాలకు లొంగకుండా కుత్బుల్లాపూర్ ప్రజలు తొమ్మిదేళ్ళలో జరిగిన అభివృద్ధిని చూసి మరింత అభివృద్ధిని కోరుకున్నారు కనుకే ఇంతటి అభివృద్ధి సాధ్యమైందన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్‌కు శుభాకాంక్షలు తెలిపిన బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముఖేష్ గౌడ్



కాప్రా,మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి గా డా. బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించిన పొన్నం ప్రభాకర్ గౌడ్ ను సోమవారం బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముత్యం ముఖేష్ గౌడ్ మర్యాదపూర్వకంగాకలిశారు. , ఈ సందర్భంగా రాష్ట్రంలో బీసీ సబ్సిడీ రుణాలు పునరుద్ధ రించాలని, కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చినట్లు రాష్ట్రంలో కులగణన చేపట్టి, బీసీ లకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఆయన విన్నవించారు. కార్యక్రమంలో వినయ్, కోల రమేష్, వెంకటేష్ గౌడ్, తోడుపునూరి సత్య, శేఖర్, పల్లె సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## వట్టినాగులపల్లిలో ప్రజల సౌకర్యార్థం మరో బస్సు సర్వీసును ఏర్పాటు చేయాలి : కౌన్సిలర్ యాదమ్మ

గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 18) : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని వట్టినాగులపల్లిలో మహిళలకు అదనంగా బస్సు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని నార్సింగి మున్సిపాలిటీ కౌన్సిలర్ యాదమ్మ అన్నారు. ఈ మేరకు ప్రజల సౌకర్యార్థం బస్సు సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. స్థానిక ప్రజలకు ఒకే బస్సు సౌకర్యం ఉండటంతో ప్రజలు విద్యార్థులు ఇబ్బందుల పడకుండా మరో బస్సు సౌకర్యాన్ని కల్పించాలని ప్రజలు కార్పొరేటర్‌ను కోరారు. ఈ మేరకు వినతిపత్రాన్ని కార్పొరేటర్‌కు అందజేశారు.

# రవీంద్రభారతిలో ఘనంగా బ్రహ్మం టాలెంట్ హైస్కూల్ 22వ వార్షికోత్సవ వేడుకలు










హైదరాబాద్, మేజర్‌న్యూస్: వెంగళరావునగర్‌లోని బ్రహ్మం టాలెంట్ హైస్కూల్ 22 వార్షికోత్సవం సందర్భంగా వేడుకలను సోమవారం రవీంద్ర భారతిలో ఘనంగా నిర్వహించారు. స్కూల్ డైరెక్టర్ హరీష్, ప్రిన్సిపాల్ లిల్లీ ఎలిజెబెత్‌లు కార్యక్రమాన్ని ప్రారంభించగా స్కూల్ విద్యార్థులు స్వాగతం డ్యాన్స్‌తో వేడుకలను ప్రారంభించారు. నర్సరీ విద్యార్థులు మంకీ డ్యాన్స్‌తో ప్రేక్షకులను అలరించారు. 90లోని వాణిజ్య ప్రకటనలకు అనుగుణంగా విద్యార్థులు డ్యాన్స్‌లతో ప్రేక్షకులకు అర్థం అయ్యే రీతిలో నృత్యం చేశారు. అనంతరం కరాటే, కుంగ్‌ఫూ, యోగా, ఫార్మర్ డ్యాన్స్, తమిళ ఫోక్ డ్యాన్స్, హర్రర్, కెజిఎఫ్ డ్యాన్స్‌లతో ప్రేక్షకులను అలరించారు. చంద్రయాన్ విజయ వంతం అంశంపై రాకెట్ ప్రయోగం విజయవంతం అయిన రీతిని కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు. చివరిలో ఫ్యాషన్ షోతో ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేశారు. ప్రిన్సిపాల్ లిల్లీ ఎలిజెబెత్ మాట్లాడుతూ స్కూల్ నిర్వహణకు తమ ఉపాధ్యాయులే ఆయువుపట్టు అని, వారి కృషి సహాయ సహకారాలతోనే నిర్వహణ సజావుగా సాగుతోందని, వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలుపుతూ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈసందర్భంగా ఈకార్యక్రమాన్ని నిర్వహించడానికి సహకరించిల విజయవంతం చేసినందులకువిద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వివిధ అంశాలలో ఉత్తీర్ణత సాధించిన స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులకు డైరెక్టర్ లు, వైస్ ప్రిన్సిపాల్ అనిల్, ప్రిన్సిపాల్ చేతులమీదుగా మెమెుంటోలు అందజేసి అభినందించారు. ఈకార్యక్రమం నిర్వహణలో భాగంగా పాలు పంచుకున్న స్కూల్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. చివరిగా జనగణమన జాతీయ గీతాలాపనతో కార్యక్రమాన్ని ముగించారు.




## ఎమ్మెల్యే దేవిరెడ్డికి వైదేహినగర్ నార్త్ వెల్ఫేర్ అసోసియేషన్ శుభాకాంక్షలు

# బహుమతి ప్రదానం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేష్ అధ్యక్షుడు పోగుల రాంబాబు ఆధ్వర్యంలో కాలనీ సభ్యులు నార్త్ కాలనీ వాసులు, సౌత్ కాలనీ వాసులు ఎల్బీనగర్ ఎమ్మెల్యేగా గెలుపొందిన దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీల అభివృద్ధి కి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానన్నారు. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పరితపించే ఎమ్మెల్యే దేవిరెడ్డి నేతృత్వంలో ఎల్బీనగర్ నియోజకవర్గం మరింత అభివృద్ధి సాధిస్తుందని ఈ సందర్భంగా కాలనీ అద్యక్షుడు పోగుల రాంబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజేందర్‌రెడ్డి, వేణుగోపాల్, నాగరాజు, రామ్మోహన్, ప్రసాద్ మూర్తి, సుధాకర్, పూర్ణచంద్రరావు, సాంబశివరావు, పేర్రాజు విద్యాశంకర్, రమణమూర్తి, రోశయ్య, రామక్రిష్ణ, రామిరెడ్డి, రాజేశ్వర్,పద్మ, రంగప్రసాద్, పిఎస్.ఆర్.మూర్తి, వెంకటరామిరెడ్డి, సాయి శ్రీనివాస్, అమ్రోస్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కల్సి శుభాకాంక్షలు తెలిపిన ఎస్. ముజీబ్‌హుస్సేనీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃటి.ఎన్.జి.ఓ.హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్. ఎం.హుస్సేనీ (ముజీబ్)జిల్లా కార్యదర్శి విక్రమ్‌కుమార్‌తోకల్సి బి.సి.సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన శుభ సందర్భంగా ఆయనను మర్యాద పూర్వకంగాకల్సి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాకప్పి ఘనంగా సత్కరించి ప్రత్యేకంగా శుభకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎస్. ముజీబ్‌హుస్సేనీ మాట్లాడుతూ రవాణా శాఖలో ఉద్యోగులు ఏదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తగిన చొరవ తీసుకోవాలని ఆయన రాష్ట్ర మంత్రికి విన్నవించారు. ఈ సందర్బంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే స్పందించి, అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నందున,అన్ని సమస్యలపై సమావేశాల తర్వాత కూలంకుషంగా చర్చించి, ఉద్యోగులకు తగిన న్యాయం చేసి,వారి సమస్యలను పరిష్కరిస్తానని తగిన హామీ ఇచ్చినట్లు ముజీబ్‌హుస్సేనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు శంకర్,రవాణా శాఖ యూనిట్ అధ్యక్షుడు అరుణేందర్ ప్రసాద్,కార్యదర్శి పవన్‌కుమార్, కోశాధికాఇరి ఉదయ్‌రాజ్,ఉపాధ్యక్షులు మహ్మద్ పర్వేజ్,సంయుక్త కార్యదర్శి శ్రీలత,కార్య నిర్వాహణ కార్యదర్శి నవీన్‌కుమార్,వాసిఫ్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# మీ అందరి సమిష్టి కృషి వల్లే బిఆర్ఎస్ పార్టీకి అఖండ విజయం సాధ్యమైంది

**-కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి తిరుగులేదు, ఇతర పార్టీలకు స్థానం లేదని రుజువు చేశారు -కృతజ్ఞతా సభలో ఎమ్మెల్యే కేపీ.వివేకానంద**









దుందిగల్ మేజర్ న్యూస్ : మీ అందరి సమిష్టి కృఎషి వల్లే బిఆర్ఎస్ పార్టీకి అఖండ విజయం సాధ్యమైందని, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి తిరుగులేదు, ఇతర పార్టీలకు స్థానం లేదని రుజువు చేశారని కృఎతజ్ఞతా సభలో ఎమ్మెల్యే కేపీ.వివేకానంద పేర్కొన్నారు. సోమవారం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బహదూర్ పల్లి లోని మేకల వెంకటేశం గార్డెన్స్ నందు ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆధ్వర్యంలో కృఎతజ్ఞతా సభ నిర్వహించారు. ఈ సందర్బంగా నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలను ఎమ్మెల్యే కేపీ.వివేకానంద అభినందించారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల ముమ్మర ప్రచారం, సమిష్టి కృఎషితో ఇటీవల జరిగిన ఎన్నికల్లో 85,576 ఓట్ల మెజారిటీతో చారిత్రాత్మక విజయాన్ని కట్టబెట్టారని అన్నారు. నా రాజకీయ ప్రస్థానంలో ఇంతటి అపూర్వ విజయాన్ని కట్టబెట్టినందుకు ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త, అభిమానులు, శ్రేయోభిలాషులకు కృఎతజ్ఞతలు తెలియజేసేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసానని అన్నారు. ఇది నా ఒక్కడి గెలుపు కాదని, మనందరి సమిష్టి విజయమని అన్నారు. మీరంతా వివేకానంద మా ఇంటి వ్యక్తి అనుకోని ఓటు వేసి, ఇతరులతో కూడా ఓటు వేసేలా వారిని ప్రోత్సహించారు కనుకే నా జీవితంలో మరిచిపోలేని విధంగా రాష్ట్రం మొత్తం కుత్బుల్లాపూర్ గురించి చర్చిస్తూ మన అభివృఎద్ధి గురించి మాట్లాడుకునేలా చేశారన్నారు. కుత్బుల్లాపూర్ నియోజవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి తిరుగులేదని ఇతర పార్టీలకు స్థానం లేదని రుజువు చేశారన్నారు. ఇంతలా నా వెంట ఉండి నా గెలుపుకు కృఎషి చేసిన నాయకులు, కార్యకర్తల మేలు మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి, కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, దుండిగల్ కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, వివిధ కాలనీలు, బస్తీల సంక్షేమ సంఘాల నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కామర్స్ గెస్ట్ లెక్చరర్‌కై దరఖాస్తు...

## డిగ్రీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రాధిక

బాలాపూర్ మేజర్ న్యూస్(డిసెంబర్ 18); బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ గెస్ట్ లెక్చరర్ దరఖాస్తు చేసుకోవడానికి ప్రకటన విడుదల చేస్తున్నట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ రాధిక తెలిపారు. సోమవారం నాడు పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ కమిషనర్ ఆఫ్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్, వారి అనుమతి మేరకు కామర్స్ డిపార్ట్మెంట్లో ఒక పోస్టు గెస్ట్ లెక్చరర్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో 55% మార్కులు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 50% మార్కులు అర్హత నెట్టు సెట్ పీహెచ్డీ అర్హతలు గలవారికి ప్రథమ ప్రాధాన్యం కల్పించబడుననీ అన్నారు.

# ఆసుపత్రిలో మౌలిక వసతులు కల్పించండి

## డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డికి విన్నవించుకున లాలాపేట ఆసుపత్రి వైద్య సిబ్బంది, డాక్టరు



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి ):తుకారం గేట్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (UPHC) లాలపెట్, ప్రభుత్వ ఆస్పత్రిలో ఈ రోజు హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ (HDS) ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో వైద్య సిబ్బంది కి ఆస్పత్రిలో కనీస మౌలిక సదుపాయాలు లేవని డ్రెస్సింగ్ రూమ్, మంచినీరు, బోర్ వాటర్, వివిధ రోగాల బారిన పడిన రోగులకు కూడా బాత్రూం లేవని డిప్యూటీ మేయర్ కు తమా సమస్యలను విన్నవించుకున్నారు. స్పందించిన డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు, రాష్ట్రం లో చలి తీవ్రత అధికంగా ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ పిల్లల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, రోగాల బారిన పడకుండా కాపాడుకోవాలని సూచించారు, ఆసుపత్రికి వచ్చే పిల్లలకు తక్షణ వైద్యం అందించి తగిన జాగ్రత్తలు సూచనలను వారికి అందజేయాలని తెలిపారు. ఈ యొక్క సదస్సులో సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ (SPHO) డాక్టర్ జయశ్రీ , మెడికల్ ఆఫీసం(MO) డాక్టర్ సౌశీల్య రాణి , హాస్పిటల్ సిబందులు, స్టాఫ్ నర్స్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలకు నూతన మంత్రివర్గంలో సరైన ప్రాధాన్యత లభించలేదు

## ఎమ్మార్పీఎస్ , ఎంపీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు బి. ఎన్. రమేష్ కుమార్ మాదిగ వెల్లడి



హిమాయత్ నగర్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రివర్గములో మాదిగలకు జనాభా దామాషా ప్రకారం ప్రాధాన్యత కల్పించలేదని మాదిగ రాజకీయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బి.ఎన్ రమేష్ కుమార్ మాదిగ ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం బషీర్బాగ్ దేశోద్ధారక భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి వారు మాట్లాడారు. రాష్ట్రంలో నూతనంగా కొలువుతీరిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రివర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా గలిగిన మాదిగలకు మంత్రివర్గంలో ఒకే స్థానాన్ని కల్పించడం గర్హనీయమన్నారు. తమకు రెండు మంత్రి పదవులు రావాలని ప్రభుత్వానికి గుర్తు చేశారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో కూడా తమకు అన్యాయం జరిగిందని ఆవేదన చెందారు .ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కు పలుమార్లు విజ్ఞప్తి, వినతి పత్రాలు అందజేసిన పెడచెవిన పెట్టాడని వెల్లడించారు. కనుకనే గడిచిన ఎన్నికల్లో మాదిగలు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓట్లు వేశారని గుర్తు చేశారు. తమ కులానికి మంత్రివర్గంలో న్యాయం జరిగితేనే రాబోయే పార్లమెంటు, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి మాదిగలు తిరిగి పట్టం కడతారని అన్నారు. లేకుంటే రాబోయే ఎన్నికల్లో మాదిగలు తమ భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తారని రమేష్ కుమార్ మాదిగ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నాగభూషణం మాదిగ ,మాతంగి రమేష్ మాదిగ ,బొక్కల నరసింహ మాదిగ ,లాజర్ మాదిగ, శ్రీను మాదిగ ,సాయన్న మాదిగ, కుషాల్ మాదిగ, బాలమణి మాదిగ ,చిరంజీవి మాదిగ తదితరులు పాల్గొన్నారు.



పెద్ద చర్లపల్లి ఆర్టీసి బస్ స్టాప్ వద్ద జిహెచ్ఎంసి వారి ఏర్పాటు చేసిన టాయ్ లెట్స్ నిరుపయోగంగా ఉన్నాయని వాటర్ సౌకర్యం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని స్థానికులు స్థానిక కార్పొరేటర్ శ్రీమతి శ్రీదేవి యాదవ్ దృాఎష్టికి తీసుకురావడం తో సోమవారం ఆమె పరిశీలించారు. అనంతరం ఆమె జిహెచ్ఎంసి ఇంజనీరింగ్,వాటర్ వర్క్స యూజీడి ఏ ఈ లు స్వరూప,రోహిత్ ల ను సిబ్బందితో వెళ్లి పరిశీలించా ల ని ఆదేశించారు. బోర్ వేస్తేనే నీటి సౌకర్యానికి అవకాశం ఉంటుందని లేదంటే రోజు వారీగా ట్యాంకర్ల తో నీటిని ఏర్పాటు చేయాల్సి వస్తుందని అంచనా కి వచ్చారు. ఉన్నత ఆధికారులతో మాట్లాడి త్వరలోనే సమస్య పరిష్కారానికి కృాఎషి చేస్తానని కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్ అన్నారు..ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు. కాప్రా, మేజర్ న్యూస్ :



సైనిక్ పూరి లోని పార్టీ కార్యాలయంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని సోమవారం రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు. కాప్రా, మేజర్ న్యూస్ :

### కొమ్ము గ్రేవ్ యార్డ్ ను పరిశీలించిన కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్



కాప్రా, మేజర్ న్యూస్ : చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్ సోమవారం జిహెచ్ఎంసి అధికారులతో కలిసి కొమ్ము గ్రేవ్ యార్డ్ ను సందర్శించి అక్కడ నెలకొన్న సమస్యలపై ఆరా తీశారు. ఎలక్ట్రికల్ లైట్స్ మరియు బోర్ పని చేయడం లేదని గుర్తించారు. బోర్ లో నీరు ఇంకిపోవడంతో నూతన బోర్ మంజూరు కి కృాఎషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఆధికారులు,సిబ్బంది, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

## యూజిడి పైప్లైన్ పనులకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా, మేజర్ న్యూస్ :కాప్రా డివిజన్ శంకు కాలనీ లో నూతనంగా 10 లక్షల రూపాయల నిధులతో ఏర్పాటు చేసిన పైపు లైన్ పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. .ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణ రాజ్ శివమణి,డివిజన్ ప్రెసిడెంట్ సుడుగు మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గిల్బర్ట్, కాలనీ ప్రెసిడెంట్ శివయ్య,డిఈ సతీష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఖాద్రి కాలనీల సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తా : ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్ , మేజర్ న్యూస్ :హస్తినాపురం డివిజన్ క్వాద్రి కాలనీ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు,మాజీ వార్డ్ కమిటీ సభ్యులు సయ్యద్ పాషా, డివిజన్ మైనార్టీ జనరల్ సెక్రెటరీ అబ్బాస్, జమీర్ భాయ్, రషీద్, జబ్రిబాయి ఖయూ బాయ్ లు సోమవారం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని క్యాంప్ కార్యాలయంలో కలిశారు . ప్రధానంగా కాలనీలో యుజిడి,సిసి రోడ్లు, సిసి కెమెరాలు వంటి సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించాలని ఆయనను కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఎల్బీనగర్ నియోజకవర్గం లోని ప్రధాన సమస్యలను ఇప్పటికే పరిష్కరించామని, కాలనీవాసులు కోరిన విధంగా సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని ఆయన మాట ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన పాదయాత్రలో వచ్చిన ప్రతి ఫిర్యాదును పరిశీలించి సమస్యలను పరిష్కరిస్తానన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ను సన్మానించిన జాతీయ వడ్డెర్ల సంఘం ప్రతినిధులు



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర బీసి సంక్షేమ,రవాణా శాఖా మంత్రిగా పదివీ బాధ్యతలు చేపట్టిన పొన్నం ప్రభాకర్ను సోమవారం తన నివాసంలో జాతీయ వడ్డెర్ల సంఘం అధ్యక్షుల వేముల వెంకటేష్ సత్కరించి,శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. వడ్డెర్ల అభివృాఎద్ధికి నిధులు అధికంగా కెటాయించాలని విజ్ఞప్తి చేశారు. అన్ని రంగాల్లో వెనుకబడిన తమకు బడ్జెట్ కెటాయింపుల్లో అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. నామినెటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలని ఆయన మంత్రిని కోరారు. ఈకార్యక్రమంలో కోశాధికారి బత్తుల లక్ష్మీకాంతయ్య,నాయకులు మధు,తిరుమలేష్,వెంకట్ తదితరలు పాల్లోన్నారు.

## బండారి ప్రకాష్ గౌడ్ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ కి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి ప్రకాష్ గౌడ్ ఆరవ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండారి ప్రకాష్ గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం బండారి ప్రకాష్ గౌడు చేసిన కృాఎషినీ కొనియాడారు. మాజీ సీఎల్పీ నేత స్వర్గీయ పిజేఆర్ అనుచరుడుగా ఎంతో పేరు తెచ్చుకొని ప్రజల హృాఎదయాలలో నిలిచిపోయాడని అన్నారు. ప్రజల కోసం అహర్నిశలు తపించేవాడని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఇలాంటి నాయకులు కొంతమంది మాత్రమే ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సీనియర్ నాయకురాలు పుష్పారెడ్డి, నవీన్ గౌడ్, అబ్దుల్ బాకీ, రమేష్, దీపక్, మహేందర్, అనిల్, నజీర్ పాల్గొన్నారు.

## ప్రజ్ఞాన్ ది స్కూల్లో పద్యార్చన

ముషీరాబాద్ /మేజర్ న్యూస్ : ప్రజ్ఞాన్ది స్కూల్ లో తానా అమ్మ నాన్న గురువు పద్యార్చన ఘనంగా జరిగింది. ఉప్పల్ ప్రజ్ఞాన్ ది స్కూల్ విద్యార్థులు చిగురుమళ్ళ శ్రీనివాస్ రచించిన అమ్మ ,నాన్న, గురువు శతకాలలోని పద్యాలను కంఠస్థం చేసి 50 మంది సామూహిక గానం చేశారు. ప్రిన్సిపాల్ శ్రీమతి అరుణ్ సూర్య, కరస్పాండెంట్ శ్రీమతి శకుంతల,ప్రధానోపాధ్యాయులు శ్రీమతి నళిని పాల్గొన్నారు. నిర్వహణ బాధ్యతను సత్యనీలిమ చేపట్టగా ఎలిజబెత్,, ప్రమీల సువర్ణ, స్రవంతి, సెలస్టీనా,,సునీత,కుమారి సుమ,శోభన్ బాబు పాల్గొన్నారు. ఈమేరకు సత్యనీలిమ ఈ వివరాలను తెలిపారు.

# ఘనంగా జిల్లా మెథడిస్ట్ క్రిస్మస్ వేడుకలు..

**ప్రతి ఒక్కరికి క్రీస్తు ప్రేమను సువార్తను తెలుపవలసిన అవసరం ఉంది ▶▶ ప్రపంచానికి ప్రేమను శాంతిని తెలిపింది క్రైస్తవం**

**హైదరాబాద్ రీజినల్ కాన్ఫరెన్స్ మెథడిస్ట్.. బిషప్ డాక్టర్ ఎంఏ డానియేల్**



మొయినాబాద్ మేజర్ న్యూస్ :మొయినాబాద్ మండల కేంద్రంలోని మెథడిస్ట్ డిస్ట్ గ్రౌండ్ లో మొయినాబాద్ మెథడిస్ట్ జిల్లా ఆధ్వర్యంలో జిల్లా క్రిస్మస్ వేడుకలు అట్టహాసంగా జరిగాయి క్రిస్మస్ డిసెంబర్ మాసంలో ప్రతి ఏటా జరుపుకునేటువంటి ఆనవాయితీ క్రిస్మస్ సంబరాల్లో భాగంగా జిల్లా క్రిస్మస్ వేడుకలను 29 గ్రామాల మెథడిస్ట్ సంఘాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. మధ్యాహ్నం పెద్ద ఎత్తున జిల్లా మొయినాబాద్ మెథోడ్ ఈస్ట్ జిల్లా క్రిస్మస్ వేడుకలను మొయినాబాద్ మెథడిస్ట్ జిల్లా అధికారి రెవరెండ్ పి విజయ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెథడిస్ట్ హైదరాబాద్ రీజినల్ కాన్ఫరెన్స్ బిషప్ ఎంఏ డానియల్. ఆశా డేనియల్. ఆల్ ఇండియా అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ విలియం. అర్ కుమార్. హెచ్ఆర్సీ కాన్ఫరెన్స్ ట్రెజరర్ రెవ. ఎ.స్టీవెన్.. హెచ్ ఆర్ సి ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ. రేవరెండ్.సి జి దయానంద్. హెచ్ఆర్సీ బెనువలెన్స్ ట్రెజరర్ ఈ. రాజప్రవీణ్ . హెచ్ఆర్సీ ప్రాపర్టీ కమిటీ చైర్మన్. వి. డి సామ్యూల్. హెచ్ఆర్సీ యూత్ ప్రెసిడెంట్ వినయ్ రాజ్. హెచ్ఆర్సీ యూత్ డైరెక్టర్. పాస్టర్ రెవరెండ్ జోయల్ ఇమ్మానియేల్ హాజరయ్యారు.. ఈ సందర్భంగా 29 గ్రామాల మెథొడిస్ట్ సంఘాల నుంచి అశేషంగా తరలివచ్చినటువంటి క్రైస్తవ సంఘసులను ఉద్దేశించి బిషప్ డేనియల్ ప్రసంగిస్తూ క్రీస్తు కలిగినటువంటి ప్రేమను క్రైస్తవ బిడ్డలుగా ప్రతి ఒక్కరం కలిగి ఉండాలని క్రీస్తు ప్రేమను ఆయన సువార్తను ఈ సమాజానికి తెలుపాల్సిన అవసరత బాధ్యత క్రైస్తవ బిడ్డలుగా మనపై ఉందని క్రీస్తు ప్రేమను ప్రతి ఒక్కరు రుచిగొనేలా సువార్త చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు క్రీస్తు లోక రక్షకుడని ప్రపంచంలోనే క్రీస్తును ఎరిగినవారు ఎక్కువగా ఉన్నారని ఇంకా ఎంతోమంది క్రీస్తుని నమ్మకోకుండా ఉన్నారని అన్నారు యేసుక్రీస్తు సృష్టికర్త దేవాదిదేవుడు ఆయన మానవులైన మన కొరకు మన పాపములను క్షమించుటకుగాను పరిశుద్ధ రక్తము కార్చి పాప క్షమాపణ నన్ను మానవాళికి ఇచ్చుటకుగాను ఆయన అన్ని వదులుకొని ఈ భూమిపై ఏసుక్రీస్తు గా నరరూపి నరరూపము దాల్చి వచ్చాడని బెత్లహేము అనే గ్రామంలో మరియ గర్భమున పశువుల పాకలో పుట్టాడని ఏసుక్రీస్తు మన కొరకు సిలువపై మరణించి మానవ ఆలికి నరకము నుండి పరలోకమునకు దారులు వేశాడని పరలోక ద్వారాలు తెరిచారని క్రీస్తు ప్రేమ క్రీస్తు రక్త ప్రోక్షణ జరగకుంటే మానవాళికి పరలోకంలోనికి ప్రవేశం ఉండేది కాదని గుర్తు చేశారు నేటి యువత యువజన జీవితంలో క్రీస్తును గూర్చిన సువార్త కాడిని భుజాలపై మోయాలని ఎంతో భారం కలిగి సువార్తను ప్రకటించాలని ఇంకా ఎన్నో ఆత్మలను రక్షించి క్రీస్తు మార్గంలో నడిపించాలని క్రైస్తవ మంటే మతం కాదని క్రైస్తవం అంటే మార్గమని అన్నారు యవనస్తులు తల్లిదండ్రులను లోకసంబంధమైనటువంటి అనేక మైనటువంటి వాటికి మాదకద్ర వేలకు అలవాటు పడకుండా క్రీస్తు మార్గంలో నడిచి ఉన్నతలుగా ఎదగాలని వారు కోరారు అనంతరం ఆయన ప్రార్థన ఆశీర్వాదాలు తో ఈ కార్యక్రమం ముగిసింది అనంతరం మేతోడిస్ట్ సంఘంలో పాస్టల్ గా పనిచేస్తున్నటువంటి ఆయాసంగా పాస్టర్లకు క్రిస్మస్ గిఫ్ట్ లను ఆయన చేతుల మీదుగా అందజేశారు ఆ తర్వాత అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పెద్దలు షాబాద్ దర్శన్. డప్పు రాజు. ఎల్ ప్రవీణ్ మొయినాబాద్ మెథడిస్ట్ ఎం వై ఎఫ్ జిల్లా అధ్యక్షులు కాడిగళ్ల ప్రణయ్ కుమార్. అడ్వైజర్లు చేవెళ్ల ప్రభు చరణ్. బోడ రాహుల్ . చిల్కూర్ ప్రభాకర్ . ప్రేమ్ కుమార్. దేవకుమార్ వార్డు మెంబర్ వెంకటేష్. టిఆర్ఎస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆలూరు రమేష్. మాది ఎం వై ఎఫ్ సభ్యులు హైదర్ షాకోట్ ప్రశాంత్ దేవదానం శ్రీధర్. ఆయా గ్రామాల మెథడిస్ట్ సంఘ సభ్యులు సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## రావిచేడ్‌లో ఘనంగా అయ్యప్ప మాలధారణ భక్తుల ఇరుముడులు

కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మా



కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 18): కడ్తాల్ మండలం రావిచేడ్ గ్రామంలో సోమవారం అయ్యప్ప మాలధారణ భక్తుల ఆధ్వర్యంలో మహాపడిపూజ, ఇరుముడుల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్, కాంగ్రెస్ నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి హాజరయ్యారు. ఈసందర్భంగా మాలధారణ భక్తులు, గురుస్వాములు, నాయకులతో కలిసి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్పమాలధారణ భక్తులచే ఇరుముడుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ చేగూరి వెంకటేష్, మాజీ సర్పంచ్ విఠలయ్య, కడ్తాల్ మాజీ సర్పంచ్ వేణుగోపాల్, నాయకులు బిచ్చ నాయక్, శ్రీధర్, రమేష్ గౌడ్, పి. నరేష్, రాఘవేందర్, శంకరయ్య, సంతోష్, రవి, అయ్యప్ప మాలధారణ భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్‌ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన శ్రీనివాస్,రవికుమార్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్18):రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి,బొకే అందజేసి,శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్,రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మస్న రవికుమార్. గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఏలే నరేందర్, రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం ఉపాధ్యక్షుడు మస్నా అశోక్, కానంపేట్ నర్సింగ్ తదితరులు ఉన్నారు.

## మృతుల కుటుంబాలకు డిసిసి అధికార ప్రతినిధి రూ. 10వేల ఆర్థిక సహాయం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 18): కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన దొరగంటి జంగయ్య గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ ఈనెల17న మృతిచెందాడు. ఈ మేరకు విషయం తెలుసుకున్న డిసిసి అధికార ప్రతినిధి, ఎంపిటిసిల ఫోరమ్ రంగారెడ్డి జిల్లా గౌరవాధ్యక్షులు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి సోమవారం స్థానిక నాయకులతో కలిసి మృతుడి కుటుంబీకులను పరామర్శించి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా స్థానిక పోస్టాఫీసు కాలనీకి చెందిన జహంగీర్ (బాబ్రీ), సత్తార్వాళ్ల తల్లి ఈ నెల 12న మృతిచెందిన విషయం తెలుసుకొని మృతురాలి కుటుంబీకులను గూడూరు శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులకు 5వేల రూపాయల ఆర్థికసహాయం అందించారు.మృతుల కుటుంబీకులను పరామర్శించిన సమయంలో డిసిసి అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి వెంట మండల కో-ఆప్షన్ సభ్యులు ఎం.డి జహంగీర్ బాబా, మాజీ ఎంపిటిసి గురిగల్లా లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ తిరునగరి వేణుగోపాల్, వార్డు సభ్యులు, నాయకులు మల్లయ్య, రాంచందర్‌నాయక్, మంకీ శ్రీను మమతా, రాయికంటి బీక్షపతి, మాలే మల్లేశ్‌గౌడ్, మహేష్, ఇమ్రాన్, ఎర్రొల్ల శ్రీకాంత్, రామకృష్ణ, రమేష్, శ్రీను, మధు, సాయి, విజేందర్ తదితరులున్నారు.



## రోడ్ల విస్తరణ వెంటనే చేపట్టాలి

మున్సిపల్ చైర్మన్. వైస్ చైర్మన్‌కు వినతిపత్రం అందజేత



తుర్కయంజా మున్సిపాలిటీ మేజర్ న్యూస్ ( డిసెంబర్ 18): యంజాల్ మున్సిపాలిటీలో ఇంజాపూర్ 13వ వార్డులో ల్యాండ్ మార్క్ కాలనీలోని స్నేహపురి కాలనీకి వెళ్లే ప్రధాన రహదారిని, పొడిగించి రోడ్డు విస్తరణ చేపట్టాలని స్నేహపురి కాలనీ వాసులు మున్సిపల్ చైర్మన్ మల్ రెడ్డి అనురాధ రాం రెడ్డి మరియు వైస్ చైర్మన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్ కి వినతి పత్రం సోమవారం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీలో ఎమ్మెల్యే సహకారంతో రోడ్లు విస్తరణ కోసం కృషి చేస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. రాబోయే బడ్జెట్ సమావేశం లో ఈ యొక్క పనులకు ఆమోదం తెలిపి, పనులు చేపడుతామని భరోసా ఇవ్వడంతో కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో బొక్క వంశీధర్ రెడ్డి,స్నేహపురి కాలనీ అధ్యక్షులు రాం రెడ్డి,ఉపాధ్యక్షులు గౌరిశంకర్, సంయుక్త కార్యదర్శి తిరుపతయ్య, కార్యదర్శి అచ్యుత్ రెడ్డి,కార్యనిర్వాహక కార్యదర్శి గోపాల్, కాలనీ వాసులు లవకుమార్, ధనరాజ్ గౌడ్ పాల్గొన్నారు.

## విజయవంతమైన ఉచిత కంటి వైద్య శిబిరం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ డిసెంబర్ 18 : జిల్లా అందత్వ నివారణ సంస్థ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కృష్ణ ఆదేశానుసారం లయ న్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు, రామ్ రెడ్డి లయన్స్ ఐ హాస్పిటల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. వృ ఎద్ధులకు, కంటి చూపు మందగించిన వారికి లయన్స్ క్లబ్ ఎప్పుడు అండగా ఉంటుందని క్లబ్ ఫాస్ట్ రీజియన్ చైర్మన్ ఎం. చంద్రశేఖర్ అన్నారు. నియోజకవర్గ స్థాయిలో లయన్స్ క్లబ్ నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిబిరంలో కంటి వైద్యులు ఏం. చంద్రశేఖర్ 95 మందికి కంటి శుక్లాల పరీక్షలు నిర్వహించగా అందులో 35 మందిని ఐఓఎల్ ఆపరేషన్ నిమిత్తం రామ్ రెడ్డి లయన్స్ ఐ ఆసుపత్రికి తరలించినట్లు పిఆర్ఓ పాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి కొరివి వెంకటయ్య, సంయుక్త కార్యదర్శి ఎంగలీ బాలకృష్ణ, ఫాస్ట్ రీజియన్ చైర్మన్ ఏం. చంద్రశేఖర్, సభ్యులు కర్నాటి కొండల్ రెడ్డి, క్లబ్ పి ఆర్ ఓ పాషాపాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్



ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (డిసెంబర్ 18): ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత కలుగునని మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ అన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి దేవాలయం మూడో వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి సన్నిధానంలో స్వాములు పవిత్రమైన పూజలు చేయడం వలన కోరిన కోరికలు నెరవేరునని అన్నారు.అయ్యప్ప స్వామి అనుగ్రహంతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరారు. అయ్యప్ప స్వామి దేవాలయం మూడవ వార్షికోత్సవం జరుపుకోవడం అభినందనీయమని కొనియాడారు. దేవాలయ అభివృద్ధి కోసం తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తానని అన్నారు. ముందుగా అయ్యప్ప గురు స్వామికి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నాయిని సత్యనారాయణ, పొట్టి రాములు, బూడిద నర్సింహారెడ్డి, జి.సత్యనారాయణ, ముత్యాల మహేందర్, రాఘవేందర్, బాలు నాయక్ అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వ్యాపారం చేసుకోవాలి : ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**మొదటిపేజీ తరువాయి...** మీరు వ్యాపారం చేసుకునే క్రమంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలి అని తెలిపారు. ట్రాఫిక్ విషయంలో ప్రజలు పోలీస్ కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేయడం వల్ల స్థానిక పోలీసులు మీ మీద చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.కావున ఒక క్రమపద్ధతిలో వ్యాపారం చేసుకోవాలి అని తెలిపారు.మీరు ఇబ్బందులు పడకండి.ప్రజలను ఇబ్బందులు పెట్టకండనీ కోరారు. కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ జితేందర్ రెడ్డి,కొత్తపేటరైతు బజార్ ఈ.ఓ.స్రవంతి మరియు పలువురు వ్యాపారులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్న ఇద్దరు నిందితుల అరెస్టు-సుమారు రూ.20లక్షల స్వాధీనం

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃటి.ఎస్.ఎన్.ఏ.బి.,ఎస్.ఆర్.నగర్ పోలీసులులు సంయుక్తంగా నిర్వహించిన దాడిలో డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్న ఇద్దరు నిందితులను అరెస్టు చేసి,వారివద్దనుంచి 40ఏక్స్‌టసి పిల్స్,ఓ స్కోడా కారుకల్పి సుమారు రూ.20లక్షల విలువైన వాటిని స్వాధీనం చేసుకున్నట్లు హైదరాబాద్ టి.ఎస్.ఎన్.ఏ.బి. సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ డి. సునీత తెలిపారు. నానక్‌రాంగూడ ఫైనల్షియల్ డిస్ట్రిక్స్‌లోఇ నార్త్ డిస్ట్రిక్ట్-1 వవద్ద నివసిస్తున్న జల్లి ఆశిక్ యాదవ్ (26),ఇదే ప్రాంతంలో నివసిస్తున్న దుడ్డు రాజేష్ (25)లు బాల్యనాటి స్నేహితులు. ఈ కేసుకు సంబంధించి తమకు లభించిన విశ్వాసనీయమైన సమాచారం మేరకు ఈనెల 16వ తేదిన జల్లి ఆశోక్ యాదవ్. బాల్య మిత్రుడైన దుడ్డు రాజేష్‌కల్పి తరచుగా హైదరాబాద్‌లోని ఫైనాన్సియల్ డిస్ట్రిక్టులోని ఓ ఆపార్టుమెంట్‌లోకల్పి నివసిస్తుండేవారని ఎస్.పి. పేర్కొన్నారు. విలాసవంతమైన జీవితానికి అలవాటుపడిన వీరిద్దరు అధికంగా డబ్బులు సంపాదించేందుకు గంజాయి,డ్రగ్స్‌ను హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో నిర్వహించే ప్రైవేట్ పార్టీలకు రహస్యంగా తమకు తెలిసినవారికి సరఫరా చేసేందుకుగాను ఈనెల 18వ తేదిన ఎస్.ఆర్.నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వారికి తెలిసిన రహస్యంగా గంజాయి,డ్రగ్స్‌ను సరఫరా చేసేందుకు ప్రయత్నించినట్లు తమకు విశ్వాసనీయమైన సమాచారం లభించడంతో తమ పోలీసులు దుడ్డు రాజేష్ మరో 12 మంది వినియోగదారులకు డ్రగ్స్‌ను అమ్ముతుండగా, తమ పోలీసులు ఇద్దరిమీద నిఘా ఉంచి, చాకచక్యంగా వారిద్దరిని పట్టుకుని,వారివద్దనుంచి పిల్స్,ఓ కారుతోకల్పి సుమారు రూ.20లక్షల విలువైన వాటిని స్వాధీనం చేసుకుని,విచారణ నిమిత్తం ఇద్దరిని ఎస్.ఆర్.నగర్ పోలీసులకు అప్పగించినట్లు ఎస్.పి. డి. సునీత తెలిపారు. ఈ దాడిలో ఈ దాడిలో ఇన్స్పెక్టర్ పి. రాజేష్, ఎస్.ఐ. సి. వెంకటేష్‌తోపాటు సిబ్బంది,ఎస్.ఆర్.నగర్ పోలీసులు పాల్గొన్నారు.

### హైదరాబాద్ ఆధారిత సూపర్ ఇన్నోవేటివ్ ల్యాబ్స్ డేస్ ఖ్యు ని ఆవిష్కరించడం ద్వారా వర్క్‌స్పేస్‌ల భవిష్యత్తును విప్లవాత్మకంగా మార్పు



హైదరాబాద్, మేజర్ న్యూస్: హైదరాబాద్కు చెందిన పరిశోధన-ఆధారిత డిజైన్ కంపెనీ ఇన్నోవేటివ్ ల్యాబ్స్, బీసీఏ బ్రాడ్డెల్ క్యాంపస్ (బిల్డింగ్) వద్ద సింగపూర్లోని మొదటి సూపర్ లో ఎనర్జీ బిల్డింగ్‌లో డెస్కు విజయ వంతంగా అమలు చేయడంతో సుస్థిరత ప్రదేశంలో ఒక అద్భుతమైన మైలురాయిని సాధించింది. నిర్మాణ అథారిటీ) సింగపూర్. ఇన్నోవేటివ్ ల్యాబ్స్ యొక్క డేస్క్యు ఉద్యోగులకు స్థిరమైన పని పరిష్కారాలను అందించేటప్పుడు వారికి సహాయం చేయడం, శక్తిని ఆదా చేయడం కార్బన్ పాదముద్రను తగ్గించడం వంటి హావక్ శక్తి పొదుపులను 30%కి మెరుగుపరుస్తుంది. ఇన్నోవేటివ్ ల్యాబ్స్ ఒక సంచలనాత్మక మైలురాయిని సాధించింది, వర్క్స్పేస్ సుస్థిరత ఉత్పాదకత యొక్క ప్రకృఎతి దృశ్యాన్ని పునర్నిర్వచించటానికి సెట్ చేయబడిన పరివర్తన యుగం యొక్క అగ్రగామిగా నిలిచింది.బీసీఏ సింగపూర్తో పాటు, ఇన్నోవేటివ్ ల్యాబ్స్ నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ సింగపూర్-సింగపూర్, ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్ ప్రధాన కార్యాలయం-ముంబయి, మహానగర్ గ్యాస్-ముంబై, ఎయిర్టెల్ నక్సత్రా-గుర్గావ్, ఎలిమెంటల్ రియాలిటీ-హైదరాబాద్ ఆర్త్ డిజైన్ బిల్డ్-హైదరాబాద్లో కూడా డేస్క్యు ని ఇన్స్టాల్ చేసింది. . ఈ ప్రాజెక్టుల ద్వారా, డేస్క్యు కో 2 ఉద్గారాలను 1.7 మిలియన్ పౌండ్ల తగ్గించడం ద్వారా గణనీయమైన సామాజిక ప్రభావాన్ని చూపింది, వారి పర్యావరణ పాదముద్రను సమర్థవంతంగా తగ్గించింది.ప్రాజెక్ట్ గురించి మాట్లాడుతూ సూపర్ ఇన్నోవేటివ్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క సీఈఓ అభయ్ చిత్రాన్ష్ మాట్లాడుతూ ఇన్నోవేషన్ మా లక్ష్యం యొక్క గుండె వద్ద ఉంది. బీసీఏ సింగపూర్లో డెస్కు విజయవంతంగా అమలు చేయడంతో, మేము వర్క్స్పేస్లను మార్చడం మాత్రమే కాదు, మేము ఒక నమూనా మార్పును ఉత్ప్రేరకపరుస్తున్నాము. స్థిరత్వం, ప్రతి డిజైన్ ఎంపికకు వ్యక్తులు మరియు గ్రహం యొక్క శ్రేయస్సు అంతర్లీనంగా ఉండే యుగానికి నాంది పలికింది.

## అక్షరలహరి పుస్తకావిష్కరణ



ముషీరాబాద్ /మేజర్ న్యూస్ : సుతారపు వెంకటనారాయణ రచించిన కవితా సంపుటి ఆవిష్కరణ రవీంద్రభారతిలో జరిగింది.ఆచార్య కొలకలూరి ఇనాక్;బైసా దేవదాసు;డాక్టర్ అమ్మంగి వేణుగోపాల్;డాక్టర్ నాల్లేస్వరం శంకరం;; బిక్కి కృష్ణ ; డీ.దైవాధీనం;అనుముల ప్రభాకరా చారి అతిధులుగా హాజరయ్యారు. తెలంగాణా కవుల సంఘం ఆద్వర్యంలో ఈ కార్య క్రమం జరిగింది.ఈ సందర్భంగా కవి సమ్మేళనము జరిగింది.

## హైదరాబాద్ జిల్లా రజక సంక్షేమ సభ్యుడిగా చిరుకలి శంకర్ నియామకం

ముషీరాబాద్ /మేజర్ న్యూస్ : కవాడిగూడ డివిజన్ లోయర్ ట్యాంక్ బండ్ రజక కాలనీ చెందిన చిరుకలి శంకర్ నియమితులయ్యారు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి నియామకవు ఉత్తర్వులు జారీ చేశారు ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లా బీసీ కార్పొరేషన్ డెవలప్మెంట్ అధికారి జి. ఆశన్న చేతుల మీదుగా నియామకవు ఉత్తర్వులు చిరుకలి శంకర్ కు అందజేశారు శంకర్ విలేకరుల సమావేశంలో వివరించారు ఈ సందర్భంగా లోయర్ ట్యాంక్ బండ్ తెలంగాణ రజక ఐక్యవేదిక కార్యాలయంలో మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ ప్రాథమిక రజక సహకార సంఘాల రజకుల సమస్యల పరిష్కారానికై తన వంతు కృఎషి చేస్తానన్నారు రజకులకు దోబీఘాట్ ఆధునికరణ, అభివృఎద్ధి రజకుల సంక్షేమ పథకాలను అందించేందుకు తన వంతు కృఎషి చేస్తానని హామీ ఇచ్చారు

## అంజన్ లోగిలిలో కార్యకర్తల సందడి...

ముషీరాబాద్ /మేజర్ న్యూస్ :మాజీ ఎంపీ ఎం.అంజన్‌కుమార్ యాదవ్ , కాంగ్రెస్‌యువనేత అనిల్‌కుమార్‌యాదవ్,ఆధ్వర్యంలో న్యూఎమ్మెల్యే క్వార్టర్స్‌లో యాదవ,కురుమ సామాజిక వర్గాల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. కాంగ్రెస్ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యంలో పాల్గొన్నారు. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క , కాంగ్రెస్‌నేతలు మైనంపల్లి, వివేక్,మల్లురవి తదితర నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంతో సందడిగా సాగిన ఈ వేడుకలో అసెంబ్లీ ఎన్నికల అనంతరం కాంగ్రెస్ కార్యకర్తలు పరస్పరం కలుసుకుని సందడి చేసారు. ముషీరాబాద్ నియోజకవర్గంలో తాను గెలవకపోయినా రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలోకి రావడంతో నగరం నుండి మంత్రిపదవిని ఆశిస్తున్న అంజన్‌కు రాష్ట్ర కాంగ్రెస్‌నేతల నుండి అంజన్‌కు మంచి శుభాకాంక్షలే అందడం విశేషం.నగరం నుండి ఓ బీసీకి మంత్రి పదవి ఇస్తారన్న వార్తలతో యాదవ సామాజిక వర్గం అంజన్‌కు తమ సంపూర్ణ మద్దతు పలికారు.

## పాఠశాలల్లో అరబిక్ భాషను ప్రోత్సహించాలి

### రహబార్ సొసైటీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ వికారుద్దీన్ అలీ వెల్లడి




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :ప్రపంచ అరబిక్ భాషా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో అరబిక్ భాషను ప్రోత్సహించాలని రెహబార్ సొసైటీ ప్రధాన కార్యదర్శి సయ్యద్వికారుద్దీన్ అలీ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో మాట్లాడుతూ.. 2010లో యునెస్కో డిసెంబర్ 18న ప్రపంచ అరబిక్ భాషా దినోత్సవం గా ప్రకటించిందని తెలిపారు. పిల్లలకు ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో ఉర్దూను ప్రవేశపెట్టాలని అన్నారు .పిల్లలు నేర్చుకునేందుకు అవసరమైన అధ్యాపకులను ,సామాగ్రిని తాము అందిస్తామని వెల్లడించారు. ఉర్దూ విద్యను అభ్యసిస్తే దాదాపు 50 దేశాల్లో ఉపాధి లభిస్తుందని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా 450 మిలియన్ల ప్రజలు ఉర్దూను మాట్లాడుతున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వాలు ఈ విషయంలో చొరవ తీసుకొని ఉర్దూ భాషను అభ్యసించేలా విద్యార్థులను ప్రోత్సహించాలని సయ్యద్ వికారుద్దీన్ అలీ విజ్ఞప్తి చేశారు.నేషనల్ అరబిక్ లెర్నింగ్ కింద పాఠశాల విద్యార్థులకు ఉచిత అరబిక్ భాష నేర్చుకునే ఆకాశం ఉందని అన్నారు. నేర్చుకోదలిసిన వారు 9177757051 నెంబరును సంప్రదించాలని పేర్కొన్నారు.

## ఏపీ ఆర్ గార్డెన్స్‌లో ఘనంగా శ్రీ వీరభద్ర స్వామి కళ్యాణ మహోత్సవం



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :శ్రీ కొరవి వీరభద్ర స్వామి కళ్యాణం చంపాపేట్ డివిజన్ కర్మన్ఘాట్ హనుమాన్ దేవాలయం సమీపం లోని ఎ.పి.ఆర్ గార్డెన్స్ లో హైదరాబాద్ వీరభద్ర స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కురవి దేవాలయ వేద పండితుల సమక్షంలో కన్నుల పండుగగా జరిగింది. జంట నగరాలే కాకుండా వివిధ జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో కళ్యాణం లో పాల్గొన్నారు. -బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి మున్నూరుకాపు మహాసభ అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వరరావు, కళ్యాణ నిర్వాహకులు కాసుల అనసూయ, షాబాద్ వెంకటేశం, కాసుల వినోద్, మార్గం విజయ్ కుమార్ కొండూరు వినోద్ కుమార్, శ్రావణ కు సత్యనారాయణ, మేక దామోదర్ రెడ్డి, కాసుల మల్లికార్జున్, ఉద్దాడి చితరంజన్, డి భరత్ కుమార్, మించు ఆనంద్, హరిబాబు, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు

## కర్మన్ ఘాట్ ఆలయానికి పోటెత్తిన భక్తజనం



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :శ్రీ సుబ్రహ్మణ్య స్వామి జన్మ దినోత్సవము పురస్కరించుకొని శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానములో వేంచేసి యున్న శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి ఆలయములో సోమవారం భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ స్వామి వారికి విశేష అభిషేకములు నిర్వహించడం జరిగింది. ఆలయ చైర్మన్ మరియు ధర్మకర్తలు, అర్చక, సిబ్బంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ దర్శనములు, అభిషేకములకు ఏర్పాట్లు చేసినారు.

## హైదరాబాద్ మ్యాజిక్ సర్కిల్ లోగో ఆవిష్కరణ



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : బషీర్బాగ్లోని ప్రెస్క్లబ్లో హైదరాబాద్ మ్యాజిక్ సర్కిల్ వారి లోగోను సోమవారం ఆవిష్కరించారు.ముఖ్యఅతిథి తెలంగాణ అమెరికా అసోసియేషన్ ఇండియా కోఆర్డినేట్ డా.ద్వారకనాథ్,శ్రీలంక మ్యాజిక్ సర్కిల్ అధ్యక్షులు రోహన్ జై శేఖర్ ఆవిష్కరణ అనంతరం మాట్లాడుతూ.. హైదరాబాద్ మ్యాజిక్ సర్కిల్ అధ్యక్షులు విజయ్కాంత్ను ఈసందర్భంగా అభినందించారు.మ్యాజిక్ కళ అభివృఎద్ధికి విజయ్కాంత్ పడుతున్న తపన మాటల్లో చెప్పలేనిదని వర్ణించారు.ఈసందర్భంగా శ్రీలంక మ్యాజిక్ సర్కిల్ స్థాపించి 100 ఏండ్లు గడిచిన సందర్భంగా రోహన్, వారి మ్యాజిక్ బ్యాడ్జ్ను విజయ్కాంత్కు బహుకరించారు. మ్యాజిక్ నేర్చుకోవడం ద్వారా మైండ్ ఫవర్ పెరుగుతుందని చెప్పారు.వయసుతో సంబంధం లేకుండా 6 నుంచి 60 ఏండ్లవారి వరకు నేర్చుకోవచ్చునని తెలిపారు.తాము ఇరువురం కలిసి మ్యాజిక్ను గ్రామీణ స్థాయి వరకు తీసుకవెళ్ళే ప్రయత్నం చేస్తున్నామని పేర్కొన్నారు.



మానకొండూరు శాసనసభ్యులుగా ఎన్నికైన అంకిత్ హాస్పిటల్ అధినేత డాక్టర్. కవ్వం పల్లి సత్యనారాయణ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ అశోక్ ఉక్కుల... కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్...

25

# తప్పించుకు తిరుగుతున్న ద్విచక్ర వాహనాల దొంగ అరెస్ట్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :సునాయాసంగా డబ్బు సంపాదనకు అలవాటు పడి, ద్విచక్ర వాహనాలను దొంగిలిస్తున్న వ్యక్తిని అబిడ్స్ పోలీసులు

## 9 ద్విచక్ర వాహనాలు స్వాధీనం..

అరెస్ట్ చేశారు. అతడి వద్ద నుండి వివిధ పోలీస్ స్టేషన్ పరిధులలో దొంగిలించిన 9 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. సోమవారం అబిడ్స్ ఏసిపి ఏ చంద్రశేఖర్, ఇన్ స్పెక్టర్ నరసింహారాజు తెలిపిన వివరాల ప్రకారం.. టోలిచౌకి ప్రాంతానికి చెందిన షేక్ వాజిద్ కుమారుడు షేక్ జునైది(20) విద్యార్థి. సునాయాసంగా డబ్బు సంపాదించాలని ద్విచక్ర వాహనాలను దొంగ తనాలు చేసి అవసరమైన వారికి అమ్మి డబ్బు పొందుతున్నాడు. ఇలా హైదరాబాద్, సైబరాబాద్ పరిధిలో బేగం బజార్, అబిడ్స్ రోడ్, చార్మినార్, హబీబ్ నగర్, ఫిల్మ్ నగర్, అత్తాపూర్, నార్సింగి పోలీస్ స్టేషన్.పరిధులలో దొంగతనాలు చేశారు. సోమవారం అబిడ్స్ రోడ్ పోలీసులు బోగ్గులకుంట చౌరస్తాలో వాహనాల తనిఖీలు చేస్తున్న పోలీసులు అనుమానం స్పదంగా జునైద్ ఆక్టివా(ఎపి 12 ఎల్ 7817) ద్విచక్ర వాహనం అపి తనిఖీ చేశారు. ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో అదువులోకి తీసుకుని విచారించారు. వివిధ పోలీస్ స్టేషన్ లలో దొంగతనాలకు పాల్పడిన 9 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అతడి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఇన్ స్పెక్టర్ నరసింహారాజు, ఎస్ఐలు సుధాకర్, గౌరేందర్ గౌడ్, పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

కొండాపూర్,మేజర్ న్యూస్ : అర్హులైన ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందజేస్తామని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు.సోమవారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని సిద్దిక్ నగర్, రాఘువేంద్ర కాలనీలలో జరిగిన క్రిస్టమస్ వేడుకల సందర్భంగా జరిగిన సెమి క్రిస్టమస్ వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొని క్రిస్టమస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ సంబరాలను ఘనంగా నిర్వహించుకోవలని,ప్రతి ఒక్కరు సంతోషంగా పండుగను జరువుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తిరుపతి రెడ్డి, గణపతి ,బస్వరాజు పాస్టర్లు టి ఆర్ రాజు, జర్మయ్య మరియు క్రిస్టియన్ సోదరి సోదరమణులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రజల ఆర్జీలను త్వరగా పరిష్కరించేలా తగిన చర్యలు తీసుకోవాలి

## -జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించిన ఆర్జీలను త్వరగా పరిష్కరించేలా తగిన చర్యలు తీసుకోవాలని.నూతన ప్రభుత్వం ఏర్పాటు అయిందని,వారు ప్రవేశపెట్టిన పథకాల అమలుకు అధికారులందరు కృషి చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం లక్డికాపూల్లోని హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలనుంచి నేరుగా ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూజిల్లా అధికారులు తమకు సంబంధించి వర్చిన ఆర్జీలపై సమీక్షా సమావేశం నిర్వహించి, ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలని ఆయన అధికారులను కోరారు. ఆరోగ్య,విద్యా,దేవాదాయ, శాఖల్లో అపరిష్కృతంగా ఉన్న ఆర్జీలను త్వరగా పరిష్కరించాలని,ప్రజాప్రతినిధులద్వారా వచ్చిన ఆర్జీలకు ఏలాంటి జాప్యం లేకుండా సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం 59 ఆర్జీలురాగా,వాటిలో గృహ నిర్మాణ శాఖకు సంబంధించి 14,ఇతర శాఖలకు సంబంధించి 45 ఆర్జీలు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. వెంకటాచారి,హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో సూర్యప్రకాష్తోపాటు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కొత్త ప్రభుత్వంపై సూపర్ మాక్స్ కార్మికుల కోటి ఆశలు

జీడిమెట్ల మేజర్ న్యూస్ : సూపర్ మాక్స్ కార్మికులు కొత్త ప్రభుత్వంపై కోటి అశలు పెట్టు కున్నారు. తమ సమస్యలను పరిష్కరించి, జీవనోపాధి కల్పిస్తారని కోటి ఆశలతో ఎదురు చూస్తున్నారు. సూపర్ మాక్స్ నుంచి రావలసిన బకాయిల్ని ఇప్పించి, తమన ఆదుకోవాలని కార్మికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. సూపర్ మాక్స్ పర్సనల్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ (హైదరాబాద్) లోని ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఇండస్ట్రియల్ ఏరియా (జీడిమెట్ల)లో ఉన్న ఈ కంపెనీ రోజుకు ఒక కోటి వరకు బ్లేడు ఉత్పత్తులను తయారు చేస్తుంది. ప్రపంచంలోని 139 దేశాలకు ఎగుమతి చేసే ఇంటర్నేషనల్ కంపెనీలో పనిచేస్తున్న 1000 మంది కార్మికులకు యాజమాన్యం గత 19 నెలల నుండి జీతాలు ఇతర బకాయిలు చెల్లించడంలేదు. మరణించిన, రిటైర్ అయిన, రిజైన్ చేసిన వారికి సెటిల్ మెంట్ చేయకుండా మొత్తం 120 కోట్ల రూపాయలు వరకూ పెండింగ్ లో



పెట్టింది. కార్మిక చట్టాలను గౌరవించకుండా ఎలాంటి నోటీసు లేకుండా 30 సంవత్సరాల నుండి పనిచేస్తున్న కార్మికులను నిర్దాక్షిణ్యంగా అక్రమంగా కంపెనీ మూసివేసారు. ఈ కంపెనీపై ఆధారపడ్డ కార్మికులు లోన్స్ కట్టలేక, పిల్లలను చదివించుకోలేక, ఇంటి అద్దెలు కట్టుకోలేక అప్పుల బాధలతో అనారో గ్యాలతో పిల్లల అర్ధాకలని తీర్చలేక మనోవేదనకి గురై 20 మంది కార్మికులు చనిపో యినారు. ఈ వయసులో పూలమ్మిన చోటే కట్టెల అమ్మిన విధముగా పిల్లల కళ్ళల్లో కన్నీళ్లు చూడలేక చిన్న చిన్న ఉద్యోగాలు చేయలేక కూలి పనులు, సెక్యూరిటీ గార్డ్స గా, ఫుడ్ డెలివరీ బాయ్స్ గా పని చేస్తూ చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఈ విషయమై గతంలో ప్రభుత్వ అధికారులకు, నాయకులకు, మంత్రులకు మా గోడును విన్నవించుకున్నా కూడా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది. ఇకనైనా ఈ నూతన ప్రభుత్వం మా సమస్యను పరిష్కరించి, కంపెనీని ఓపెన్ చేసి కార్మికులకు తగిన న్యాయం చేయవలసిందిగా కోరుతూ దయాకర్, బి. యచ్. ఎస్. రాజలు సోమవారం దీక్షలో కూర్చున్నారు.

# ఎంఏయుడి, హెచ్ఎండిఏ బాధ్యతలు చేపట్టిన దానకిశోర్

▶▶ సోమవారం సచివాలయంలో బాధ్యతలు స్వీకరణ

▶▶ సచివాలయంలో దానకిశోర్ను కలిసిన సంబంధిత విభాగాల ఉన్నతాధికారులు



హైదరాబాద్ మేజర్ (న్యూస్ సిటీ ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ పరిపాలన మరియు పట్టణ అభివృాఎద్ధి శాఖ(ఎంఏయుడి) ప్రిన్సిపల్ సెక్రెటరీగా ఎం.దానకిశోర్ సోమవారం ఉదయం సచివాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్ మెంట్ అథారిటీ (హెచ్ఎండిఏ) మెట్రోపాలిటన్ కమిషనర్ గా కూడ ఆయన బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఎంఏయుడి అధికారులు, సిబ్బంది, హెచ్ఎండిఏ ఉన్నతాధికారులు, జిహెచ్ఎంసి ఉన్నతాధికారులతో పాటు పలువురు ఆయన్ను కలుసుకొని పుష్పగుచ్చాలు, మొక్కలు(ప్లాంట్స్) ఇచ్చి అభినందించారు.

# క్రీడల పట్ల యువత ఆసక్తిని పెంచుకోవాలి : శంభీపూర్ కృష్ణ



దుందిగల్ మేజర్ న్యూస్ : క్రీడాల పట్ల యువత ఆసక్తిని పెంచుకోవాలని, క్రీడలు మానసిక ఉల్లాసనికి, శారీరక ఆరోగ్యానికి దోహదపడతాయని కౌన్సిలర్ శంభీపూర్ కృాఎష్ణ అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గండి మైసమ్మలో నూతనంగా ఏర్పాటు చేసిన బాక్స్ క్రికెట్ ట్రైనింగ్ సెంటర్ ను నియోజకవర్గం బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ కృాఎష్ణ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మహేందర్ యాదవ్, నాయకులు శామీర్పేట్ హన్మంత రావు, విష్ణు వర్ధన్ రెడ్డి, ఎంబరి ఆంజనేయులు, మల్లేష్ ముదిరాజ్, శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

